
# దేశానికే రోల్ మోడల్ తెలంగాణ

- ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు
- కేసీఆర్ కానుకగా ఎన్నికల్లో లక్ష మెజార్టీని ఇవ్వాలి
- ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి



బండమైలారంలో నూతనంగా ఏర్పాటు సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

ములుగు, అక్టోబర్ 3 : సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తున్నదని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మండలంలోని బండమైలారం పారిశ్రామికవాడలో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, తునికిబొల్లారంలో 33/11కేవీ సబ్ స్టేషన్, ఆర్‌అండ్‌ఆర్ కాలనీలోని బైలంపూర్‌లో మోడ్రన్ పంచాయతీ భవనం, నూతనంగా ఏర్పటైన చిన్నతిమ్మాపూర్ పంచాయతీ భవనాలను ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపీపీ పెద్దబాల్ లావణ్యాఅంజన్‌గౌడ్, జడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మా అర్జున్‌గౌడ్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిదులు, పార్టీ శ్రేణులు, మహిళలు మంత్రి హరీశ్‌రావుకు స్వాగతం పలికారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి నర్సంపల్లి అర్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో బండమైలారంలో మంత్రికి గజమాలతో సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో భూనిర్వాసితులకు అరకొర నష్టపరిహారాన్ని అందించి చేతులు దులుపుకున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా భూనిర్వాసితులకు పునరావాస కాలనీ ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పించామన్నారు. సంక్షేమ పథకాలు ప్రతిగడపకూ చేరుతున్నాయన్నారు. పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. కాంగ్రెస్ హయాంలో విద్యుత్ కోతలతో రైతులు తల్లడిల్లారని, నేడు రెప్పపాటున కూడా కరెంట్ పోయే పరిస్థితి లేదన్నారు. 60ఏండ్లలో జరగని అభివృద్ధి పదేండ్లలో చేసి చూపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులు చేసే కుట్రలను పార్టీ శ్రేణులు, ప్రజలు తిప్పికొట్టాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన సీఎం కేసీఆర్‌కు కానుకగా ఎన్నికల్లో లక్ష మెజార్టీని అందించాలని గ్రామస్తులను కోరారు. అనంతరం నేతలతో కలిసి కొక్కొండలో పార్టీ జెండాను ఎగురవేశారు. బైలంపూర్‌లో అంబేద్కర్, మామిడ్యాలలో చాకలి ఐలమ్మ విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యూత్ వింగ్ ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా, ఏఎంసీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ వీరన్నగారి దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి నేరెళ్ల మధుసూదన్‌రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు కుక్కల బాబుగౌడ్, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు గణేశ్‌గుప్తా, లింగారెడ్డి, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, సర్పంచులు స్వాతీమధుసూదన్‌రెడ్డి, అనితాకృష్ణాగౌడ్, పావనీజగదీశ్వర్‌రెడ్డి, హంస మహేశ్ యాదవ్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బైలంపూర్‌లో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు



చిన్నతిమ్మాపూర్‌లో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు



కుమ్మర సంఘం ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావుకు ఏకగ్రీవ తీర్మాన ప్రతాన్ని అందజేస్తున్న సభ్యులు

# కేసీఆర్‌కు లక్ష ఓట్లు పడాలే

- కేసీఆర్‌కు ఆర్యవైశ్య, పద్మశాలీ, కుమ్మర, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

గజ్వేల్, అక్టోబర్ 3 : గజ్వేల్ నుంచి కేసీఆర్ మూడోసారి ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న సందర్భంగా కులసంఘాల ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మాన పత్రాలు మంగళవారం గజ్వేల్ పర్యటనలో భాగంగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆర్యవైశ్య, పద్మశాలీ, కుమ్మర, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లక్ష ఓట్లకు తగ్గకుండా గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్‌కు ఓట్లు పడాలన్నారు. గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన కేసీఆర్‌కు మంచి మెజార్టీని కట్టబెట్టాలన్నారు. ముందుగా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పత్తి మార్కెట్ వద్ద మంత్రి హరీశ్‌రావుకు తీర్మానపత్రాన్ని సంఘం అధ్యక్షుడు ప్రభాకర్‌తో కలిసి అందజేసి కేసీఆర్ ఎన్నికల నామినేషన్ ఫీజును తామే కడుతామని తెలిపారు. అందుకు వారిని మంత్రి అభినందించారు. అనంతరం కుమ్మర సంఘం ఆధ్వర్యంలో తీర్మాన పత్రాన్ని అందజేసి పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రికి తీర్మాన పత్రాన్ని మహిళలు, సంఘం సభ్యులు అందజేశారు. పద్మశాలీ సంఘ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రికి ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కుల సంఘాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని మంత్రికి అందజేస్తున్న రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు

# బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి హరీశ్‌రావు**

జగదేవ్‌పూర్, అక్టోబర్ 3 : మండలంలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కొండపోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు భిక్షపతి, గడ్డం సురేందర్, సుధాకర్, గడ్డం సుగుణాకర్, సుమన్‌తో పాటు పలువురు నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. కొండపోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, చాట్లపల్లి సర్పంచ్ రచర్ల నరేశ్, ఎంపీటీసీ కావ్య సహకారంతో మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్నామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి పాల్గొన్నారు.



మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు


# అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

- అవుసులోనిపల్లిలో పంచాయతీ భవనం, వర్గల్‌లో డీసీసీబీ బ్యాంకు కార్యాలయం ప్రారంభించిన మంత్రి
- బీఆర్‌ఎస్‌లో చేరిన నెంటూర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు

వర్గల్, అక్టోబర్ 3 : మండలంలోని అవుసులోనిపల్లిలో రూ.35లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనం, మండల కేంద్రంలో డీసీసీబీ బ్యాంకు కార్యాలయాలను మంగళవారం ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి బీఆర్‌ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. మండలంలోని నెంటూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎంపీటీసీ శ్యామలాసాదుల్లాగౌడ్, బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

**నెరవేరిన దశాబ్దాల కల : డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి**

వర్గల్ మండల రైతులు పంట రుణాల కోసం సొసైటీ బ్యాంకు లేక పూర్వపు తూప్రాన్ బ్యాంకు, గజ్వేల్ సొసైటీ బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేదని ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. మంత్రి హరీశ్‌రావుతో కలిసి మండల కేంద్రంలో డీసీసీ బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారం, మంత్రి హరీశ్‌రావు కృషితో వర్గల్ మండల రైతుల కోసం డీసీసీబీ బ్యాంకును ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, జడ్పీటీసీ బాలమల్లు, ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, వర్గల్ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కరుణాకర్, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వర్గల్ ప్యాక్స్ పాలకవర్గ సభ్యులతో మంత్రి హరీశ్‌రావు



నెంటూర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి